# [illegible]

"ఈ వేళ సుశీల ఎంత కమ్మగా పాడిందనుకున్నావ్! కడుపులో ఆకలవుతున్నా కదలిరాలేకపోయాను"

రాత్రి తొమ్మిదింటికి ఇంటికి వచ్చిన సత్యనారాయణ, కోటు విప్పి, పాగా క్రరకు తగిలిస్తూ అన్నాడు

"మీ భానుకన్న కమ్మగా పాడిందా ఏమిటి?" కాళ్ళు కడుక్కోనేందుకు చెంబుతో నీళ్ళందిచ్చి, చిత్రంగా అతని వైపు చూస్తూ అన్నది

సత్యనారాయణ విద్యుద్ఘాతం తిన్నవాడిలా నిలబడిపోయాడు ఒక్కక్షణంలో తేరుకొని ఆమెవైపు చూసి, తల దించేసుకుని, కాళ్ళు కడుక్కోసాగాడు అతని చూపులో ఏ భావమూ లేకపోయినా, "నువ్వనేదేమిటి?" అన్న ప్రశ్న ఆమెకు అందకపోలేదు

సత్యనారాయణ దీర్ఘ నిశ్వాసం వదలి, వండెంమీద లాల్చీ తీసి తువాలనుకొని ఒత్తుకోసాగాడు

"అంత తన్మయత్వమా? ఆ లాల్చీ అసలే మాసి మట్టిలా తయారయింది చాకలిరావటం మానేసి, తువాలిదిగో" అని, నవ్వుతూ .. ఒక్కక్షణం ఆగి,

"అయినా ఇంతకీ మిమ్మల్నని ప్రయోజన మేమిటి? నా కర్మ" - అని, కొంగు చెంగు వేలికి మెలిద్రిప్పుకుంటూ, వంటింట్లోకి నడిచింది

సత్యనారాయణ పంట్లాం తీసేసి, లుంగీ చుట్టబెట్టుకొని, దొడ్డివాకిట్లో మడతమంచం మీద కూర్చుని, ఆమె పిలుపుకోసం నిరీక్షిస్తున్నాడు

అతని మనస్సుమాత్రం తన భార్య అమాయకత్వం వైపూ, అనుమానంతో తనను బాధించటం వైపూ మరలింది

"వడ్డించేశాను వస్తారా? ఇంకా " అని, ఆగింది.

"వస్తున్నా" అంటూ, బరువుగానే అడుగులు కదిపాడు ఆలోచిస్తూనే అతను అన్నం కలపసాగాడు వాస్తవానికి తాను 'భాను'ని ప్రేమించాడు భాను తననూ ప్రేమించింది కాని తమ వివాహం ఎపుడు గదని తెలిసిందో, అప్పట్నుంచీ ఆమెను మరచిపోవటానికే యత్నిస్తున్నాడు. పరాకునైనా 'భాను' విషయమై తన భార్యతో ప్రస్తావించటం లేదు అయినా ఆమె తనను విశ్వసించటం లేదు

ఆ ఆలోచనలో, ఆమె నెయ్యి వడ్డిస్తూంటే 'చాలు' అనటం మరచిపోయాడు అతను నెయ్యి తక్కువ వేసుకుంటాడని తెలిసి కూడా ఆమె గిన్నె వొంచుతూ,

"మీరు ఏదో ఆలోచిస్తున్నట్టున్నారు మళ్ళీ రేపు నెయ్యి తెమ్మంటే-'తాగేస్తున్నావా'- అంటారు" అని, గిన్నె ఎత్తిపట్టుకుంది అప్పటికే పురిషిడు నిండిపోయింది

"నేను నెయ్యి ఎంత వేసుకుంటానో నీకు తెలీదూ?" అని, ఆమెవైపు సూటిగానే చూచాడు

ఉషశ్రీ

"తెలుసు కాని 'సంపాయించి తెచ్చేవాణ్ణి నేనుండగా వడ్డించటానికి నీకేం బాధ' అని చెప్పి పోడుస్తారనీ తెలుసు" అన్నది, నడుస్తూ వెనుదిగిరి చూసి

"ఈ మాటలు ఎవరేనా వింటే ఏమను కుంటారు?"

"వాళ్ళింట్లోలానే మన యింట్లో కూడా భర్తకు భార్యమీద అధార్టీ చెలాయించటం తెలుసుననుకుంటారే గాని, 'భాను' పేరు మీకు తన్మయత్వం కలిగిస్తుందనుకోరుగా!" కన్నీరు పైట చెంగుతో ఒత్తుకుంటూ అన్నది

"నిన్ను నేను ఏం బాధిస్తున్నానని నువ్వు నన్ను యిలా వేధిస్తున్నావ్?"

తల పైకెత్తి అడిగాడు

"ఉదయం తొమ్మిదింటికి గడప దాటిన కాలు రాత్రి తొమ్మిది గంటలవరకూ ఈ గడప తొక్కదు అంతవరకూ ఈ ఇంట్లో నేను ఒక్కర్తెనూ ముక్కి, మూలుగుతూ వుండాలి గడపలో కాలెడుతూనే, నా యోగక్షేమాలకంటె, నన్ను మధ్యపెట్టటం కోసం సుశీల కమ్మగా పాడిందనీ, సరళ అద్భుతంగా ఆడిందనీ, ప్రమీల ప్రమోదకరంగా ప్రసంగించిందనీ, భాను భరతనాట్యం అయినా నా కెందుకు లెండి మిమ్మల్నని ఏం ప్రయోజనం? నా కర్మ" అని, కన్నీరు వత్తుకుంది

"ఇంతకీ ఈపూట రెండు మెతుకులు తిననిస్తావా?"

"మీరలా అంటారని నాకు తెలుసు; కాని సాయంకాలం నాలుగింటికి కాలేజీ వదిలితే, రాత్రిపదింటివరకూ మీకు ఇంటికి రావటానికి తీరిక ఉండదు బిక్కు బిక్కుమంటూ ఈ కొంపలో ఒక్కదాన్నీ గోళ్లు గిల్లుకుంటూ ఎలా బ్రతకగలనో మాత్రం మీరు ఒక్కనాడూ తెలిసికొనేందుకు ప్రయత్నించరు"

పళ్లెంలో కూర ముక్కలు వడ్డిస్తూ, నిలబడి అన్నది.

"ఈ కంఠం ముడి కాస్తా ఆ కత్తిపీటతో తప్పిస్తావ్?"

"అవేం మాటలండీ, ఎప్పుడో ఆ శాకే వేసేస్తే తీరిపోతుందిగా"

"నిజంగా, నువ్వు నన్ను తినేస్తునాసుమీ! ఛీ! ఆడజాతికి విశ్వాసం లేదు

(56-వ పేజీ చూడండి)


## గర్భ నిరోధిని

స్త్రీలకు యిటు మీదట గర్భం రాకుండా లోపలికి వాడుటకు అతి నమ్మకమైన 48 సం॥ల ప్రఖ్యాతికల మందు. బహిష్టు రోజులలో మందు వాడవలెను 1 సీసా రు 10/- వి పి. 1-4-0

కావలసినవారు 1/4 ముందుగా పంపేది

డా॥ రత్నం నన్సు మెడికల్ హాల్, వలకోటబిల్డింగ్స్, హైద్రాబాదు-దక్షన

మా నూతన ప్రచురణ

**HOW TO SPEAK & WRITE CORRECTLY**

ఇంగ్లీషులో వ్రాయబడినది 228 పేజీలు: వెల రు 2/- పోస్టేజి అ. 10/-

A. S MONEY & CO (A P)
14, Sambier St, Madras 1

# ★ స్వార్థంకోసం ★

(10-వ పేజీ తరువాయి)

మించిపడ్డ తాపీ మేస్త్రీని చూశాను! పెద్దపులి తింటున్న సర్కసు పనివాణ్ణి చూశాను. గడమీదనుంచి .

ఫొటోగ్రాఫర్: రెండు రీళ్ళు తగలెట్టాను, వీడికోసం. వీడు పడి తీరవలసిందే!

కొండమీద మనిషి: దింపవయ్యా, బాబోయ్!

ప్రొప్రయిటర్ అయ్యా అతనికి పడిపోవాలని లేకపోతే అతన్ని పడెయ్యడం నా ధర్మంకాదు! క్షమించాలి! నేను చెయ్యగలిగినదంతా చేశాను! అతని కిష్టం లేకుండా పడేస్తే తప్పు కాదవుతుంది! ఇలాటి పనులు నా కలవాటులేదు కూడాను!

లావుపాటి ఆవిడ: వీల్లేదు!

వేసుకోటు వీల్లేదు! అతను పడి తీరాలి (తుపాకీ ఎత్తుతాడు)

ప్రొప్రయిటరు అయ్యా, అయ్యా, అయ్యా, ఇప్పుడుకాదు. మరోమాటు అల్లాగే చేదాం

కొండమీద మనిషి: మరో మాటేమిటయ్యోయ్!

ప్రొప్రయి: నీ పుణ్యం వుంటుంది, నువ్వు నోరుముయ్యవయ్యా బాబూ!

కొండమీద మనిషి: మరోమాటు ఛస్తే ఎక్కను! పది వేలను రూపాయిలన్నా సరే!

వేసుకోటు. పోలీసూ! (ప్రొప్రయిటర్ని చూపించి) ఇతన్ని అరెస్టు చెయ్యాలి!

ప్రొప్రయిటరు పోలీసుగారూ! పడనన్నవాడిని పడెయ్యడం నా ధర్మం కాదు!

పోలీసు ఏమయ్యా, కొండమీదాయనా, నువ్వు పడతావా, పడవా చెప్పు!

కొండమీద మనిషి: పడను మొర్రో అంటూంటే!

పోలీసు: విన్నారా! అతను పడడుట!

విలేఖరి (రాస్తూ) "స్వార్థంకోసం కూలికి వొక మనిషిని తెచ్చి కొండమీద కట్టి పన్నిన కుతంత్రం"

1వ యాత్రీ: ఎల్లా దింపుతారంటారూ?

2వ యాత్రీ: కప్పీ లుంటాయండీ!

1వ యాత్రీ. చాల్లెండి, కప్పీ లెల్లా వుంటాయి?

2వ యాత్రీ పందెం వేస్తారూ? ఎంతెంత పందెం?

1వ యాత్రీ. పదేసి రూపాయలు! ఖరారేనా? కానియ్యండి,

లావుపాటి ఆవిడ: మరయితే అతనెప్పుడు పడతాడు?

ప్రొప్రయి ఇంకోమాటు!. ఇంకో మాటు! ఇప్పుడు కాదు! అప్పుడు తాడు వొదులుగా కడతాలెండి! సరేనా?

★

# సౌండ్ బారియర్

(50-వ పేజీ తరువాయి)

చిత్రాలు తీసిన డేవిడ్ లీన్ డైరెక్టు చేశాడు సర్ రాల్ఫ్ రిచర్డ్‌సన్, ఆన్‌టాడ్, నీగెల్ పాట్రిక్ మున్నగువారు నటించారు

శబ్దవేగాన్ని (గంటకు 750 మైళ్ళు) మించి జెట్ విమానం నడపాలని బ్రిటిష్ వైమానికులు చేసిన సాహస ప్రయత్నాలు ఈ చిత్రంలో కథావస్తువు. ఈ ప్రయత్నాలకు ఒక విమాన పారిశ్రామికుడు ప్రోద్బల మిస్తూంటాడు అతని కుమార్తెను పెండ్లాడిన వైమానికు డొకడు జెట్ విమానాన్ని 750 మైళ్ళ వేగాన్ని మించి నడపాలని ప్రయత్నించి ఆ ప్రయత్నంలో ప్రమాదానికి లోనై మరణిస్తాడు. పారిశ్రామికుడు మళ్ళీ మరొక వైమానికుణ్ణి ప్రయత్నించమని ప్రోత్సహిస్తాడు పారిశ్రామికుని కుమార్తె తండ్రితో తీవ్రంగా వాదిస్తుంది "శబ్దవేగాన్ని జయించి నువ్వేమి సాధించుదామనుకుంటున్నావు? ప్రాణం అంటే నీ కింత చులకనా? అని విజ్ఞాన శాస్త్రం ప్రపంచ కల్యాణానికే తోడ్పడుతుందనీ, తను బుద్ధిపూర్వకంగా ఎవరి ప్రాణాలూ బలియివ్వడం లేదనీ, తండ్రి చెప్పినా ఆమె నమ్మదు ఆఖరున ఒక వైమానికుడు శబ్దవేగాన్ని జయిస్తాడు అప్పుడామె తను తొందరపడి శాస్త్రాన్ని, తండ్రి మనస్సునూ శంకించినందుకు పశ్చాత్తాప పడుతుంది

సైన్సుకు సంబంధించిన కథావస్తువైనా, ఈ చిత్రంలో ప్రేక్షకులకు అత్యంతాసక్తి కలిగించే 'డ్రామా' ఉన్నది. టెక్నికల్‌గా అత్యుత్తమ చిత్రాల్లో ఒకటిగా ఎన్నదగినది ఆకాశంలో విమానవేగాన్ని చూపించే దృశ్యాలు గొప్ప ఫొటోగ్రఫీకి నిదర్శనాలు. ఎడిటింగ్‌తో ఎంత 'ఎఫెక్ట్' కలిగించవచ్చునో ఈ చిత్రం చూపిస్తుంది. ★

# ★ శరస్నేహాలు ★

(11-వ పేజీ తరువాయి)

"ఔను. విశ్వాసం కుక్కలకే ఉండటం లేదు, ఇక మనుషుల కుంటుందా?"

"ఔను, ఆవేళ సూరిగాడు చెప్పనే చెప్పాడు. కాని బుద్ధిగడ్డి తిని, వెధవ ఆశయాలకోసం ఉన్న రహస్యం నీతో చెప్పిన మూలాన గాని, లేకపోతే, అందరి మొగుళ్ళలాగే, నీ మొగుడూ పరాయి ఆడదాన్ని కన్నెత్తి చూడడనీ, రాత్రి పదయినా నీ కోసం ఇంటికి వస్తాడనీ మురిసి, ముద్దులు కురిపించేదానివి ఏం?" అంటూ, అన్నం పగంలోనే లేవబోయాడు

"ఇదిగో మీరు లేస్తే నేను చచ్చినంత ఒట్టు. మీకోసం చేశాను, ఈ ఉల్లికారం, పెసరపప్పు పచ్చడీనూ" అని, కన్నీరు పూర్తిగా తుడుచుకొని, రెక్కట్టుకు కూచోబెట్టింది

అతను పీటమీదకు కూలాడు

"ఒట్లూ, ప్రతిజ్ఞలూ దేనికి? ఇంక నా గొంతుంలోంచి మెతుకు దిగొద్దూ!" అని, తణాయించాడు

"నేను కలిపి పెడ్తాను" అని, నవ్వుతూ చూసింది.

"పచ్చి వెలక్కాయ గొంతులో దిగగొట్టి, పంచభక్ష్యాలూ వడ్డించి ఏంలాభం?" అని, తల దించాడు ఆమె నెమ్మదిగా అన్నం కలిపి, అతనికో ముద్ద అందిస్తూ, తనో ముద్ద తినసాగింది

"అలా ఏడవకూడదమ్మో?" అని, మధ్యవేలితో నెత్తిమీద మొట్టాడు

"అంతే, నే నేడవాల్సిందే కాని, మీ నోటితో మీరు కూర్చోమనరుగా" అని, పంటిక్రింద నాలిక పెట్టి వెక్కిరించింది అతను కోతిలా మూతి పెట్టాడు ★

శ్రీమదాంధ్ర
మహాభారతము
ఉద్యోగపర్వము
వెల రూ 1-0-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు-1

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras.